జానకి : (అలసిన్నా) నేనింక పడుకోవాలి. మమ్మల్నిలా ఎంతకాలం వుంచుతారు!

వేదాం : ఒక వారం రోజు లుంచగలరా! చాలుగా, ఇలిపి చేయిత్తిన్ని ఇవ్వడానికి మా ఇంకా చాలా కోలాలున్నాయి ముందు.

జానకి : మా నాన్నగారికి నేనొక వుత్తరం రాసి ఇవ్వాను (రిజయగర్వంతో) అది మా ఎత్తు లను చలాయి కొట్టుదా!

వేదాం : ఎంతమాత్రం కాదు. ఆ వుత్తరం మా నాన్నగారి కందడంలో కొంచెం పొరపాటు జరిగింది. మీరు మా స్నేహితురాలితో కొన్నాళ్ళు గడపడానికి వారేదు విర్యాంకవ మా నాన్నగారు రమ్మంటున్నారు... డబ్బు దున్న కి!! (మూర్తితో) వింటున్నారా! (మూర్తి వినుదగలడు!)

జానకి : మీరు అనుకున్నది చేసినావాలను నేను మిమ్మల్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. సరే! నేను పడుకుంటాను.

వేదాం : లోకవాసం! అమ్మగారు పడుకుంటారట!

బట్లర్ : చిత్తంసార్...రండమ్మా (వెళ్ళిపోతారు)

మూర్తి : (వ్యంగ్యంగా) మీ గొప్పతనానికి నేను మిమ్మల్ని అభినందిస్తున్నాను.

వేదాం : ఎప్పటికైనా విజం ఒప్పుకోక తప్పుతుందా మూర్తిగారూ!...మీరుకూడా మావాళ్ళను ఉత్తరం రాశారా!

మూర్తి : మీకు తెలిసేఉండాలే! మా గూఢచారులు ఎక్కడ పడితే అక్కడే ఉన్నారుగా! రాముడు జానకిమాత్ర పనిమనిషి—యింకా ఎందుకో?

వేదాం : డబ్బు, మూర్తిగారూ, డబ్బు! మీరు పది లక్షలు ఆపహ్యం కలిగించడం విచారించదగిన విషయం. ఆ డబ్బులో నన్ను కపించ డానికి ధనవంతుడికిపూడా లంచం యిచ్చి వచ్చు...సరే! ఒకవారం ఇక్కడ వుండడం మీరు కష్టం కాదనుకుంటాను...ఆం! చాలా కష్టపడ్డారు; కాఫీకాని, పాలుకాని కావాలా!

మూర్తి : నేను విశ్వేనరహు విమానంలో పచ్చి మంచి నీళ్ళుకూడా తాగను.

[బట్లర్ రెండు కప్పులతో (డ్రింక్ తెస్తాడు)

వేదాం : ఇంకేం! తీసుకోండి.

మూర్తి : విమానంలో (ప్రతివస్తువుమీదకిగా నే, యిదీ మా దౌర్బల్యంవల్ల నే తీసుకుంటాను.

వేదాం : సరే! విమానం నాకర్థమయింది.

మూర్తి : మా ప్రవర్తన నీతికి విరుద్ధం—

వేదాం : (నవ్వుతూ) ఆ ఫోఫాలో కూర్చుని ఉపన్యాసాలివ్వకండి—

మూర్తి : ఇది రాక్షసం అని బల్లగుద్ది చెబుతాను. (అని బల్ల గుద్దిలోతాడు)

వేదాం : (వారిస్తూ) ఆ...ఆ...దెబ్బ తగులుతుంది. (మూర్తి వేదాంతంవంక తీక్షంగా ఒకసారి చూచి డ్రింక్ గటగట తాగేస్తాడు)

వేదాం : సిగరెట్ కావాలా?

మూర్తి : నేను వెంటనే నిద్రపోతాను.

వేదాం : అన్నట్టు, పొరపాటున్న మరో బంట ఇక్కడే వుంది. వాళ్లు బహుశః యివాళో, రేపో వివితారు. వాళ్లను చూస్తారా?

మూర్తి : వీరు యింతకుముందు చేసిన పాపాలను గురించి వినడానికి నాకు యిష్టమూ లేదు, ఓపికా లేదు.

వేదాం : సరే! రేపు వుదయం పిలవాలే కాఫీకి ఈ రూములోకి రండి.

మూర్తి : అదీ మా దౌర్బల్యంవల్లనే—

వేదాం : ఎలాగైతేనేం, రావడం కావలసింది...గుడ్‌నైట్! (బట్లర్ వస్తాడు) లోకవాసం! అమ్మగారు పడుకుంటారట!

బట్లర్ : రండిసార్! [మూర్తి వేదాంతంవంక మారి ధియంగా బట్లర్ తో వెళ్లిపోతాడు. వేదాం తంగారు ఆ వంకే చూసి, నవ్వి, యేదో ఆలోచిస్తూవుంటాడు ]

సశేషం

# కన్నడాంధ్రములు

శ్రీ గొట్టిముక్కల కృష్ణమూర్తి

సాహిత్య సముద్రము అపారమూ అనంతమైనది. బ్రహ్మసృష్టిలోని పదార్థములకన్న కవి బ్రహ్మ సృష్టిలోని పదార్థములు అనంతములూ అపారములూ. బ్రహ్మసృష్టిలోని అర్థవములు యుగముల మార్పులచే స్థలాంతర నామాంతరములు పొందినవి. కాని కవిబ్రహ్మ సృష్టిలోని పదార్థములు చిరంజీవములు, అమృతములు, నిత్యనూతనములు. బ్రహ్మసృష్టిలోని అర్థవములను కొలంబసులు జనించి అంతు కనుగొన్నారు. కాని కవిపదార్థముల కవి, కవలేనివని అందరూ అంగీకరించి ఆపాద్యమని పూరకున్నారు.

బ్రహ్మసృష్టిలోని మానవులు రెండు విధములు. ధనార్థులూ, విద్యార్థులూ అని. ధనార్థుల చెంత విద్య, విద్యార్థులచెంత ధనమూ ఉండడం చాలవరకు అరుదు. ఇటిని కన్న నవారినుడైన కవిబ్రహ్మ యీ యిరువురికీ సాహిత్య సామ్రాజ్యంలో సామరస్యమును సాధించినాడు. 'విత్', అను ధాతు వాధారంగా జ్ఞానం, విత్తం అని సాధించినాడు. కవిబ్రహ్మ సహాయంలోనే విధాత తన పని సాగించగలిగినాడని 'ధాతా యథా పూర్వ మకల్పయత్', వంటి ఋగాధారములు కనపడుచున్నవి. కావున లక్ష్యం పుట్టినది లక్షణము పుట్టుట అసంభవము.

బ్రహ్మసృష్టికి అంతమున్నది కాని కవిసృష్టి చిరంజీవము. వాల్మీకి యీనాడు మనకు లేడు కాని అతని రామాయణ మున్నదీనాటికీ. వేదవ్యాసుడు మనకు యీనాడు కానరాడు. కాని అతని భారత సంహిత నేటికీ నిలచినది. కాళిదాసకవి కాలగర్భంలో కలిసినాడు. కాని అతని, కుమారిల శకుంతలాదులనూ నూతన యౌవనంగ మనఃకన్నులుంచు కవిపించుచున్నవి. షేక్‌స్పియర్ కీర్తిశేషుడైనాడు కాని అతని రోమియో జూలియటులు మనమందు దీనాటికీ విహరించుచున్నారు. బ్రహ్మసృష్టిలోని రామకృష్ణావతార పురుషులను యీనాడు చూడలేము కాని కవిబ్రహ్మ సృష్టించిన రామకృష్ణులు, వారి విలాసక్రీడలు మనకు నేటికీ కావ్యవర్ణనములలో కనబడుచున్నవి కదా?

సాహిత్య జగత్తు ఉత్తమోత్తమమైనది. సాహిత్యం అనగా (సహితయోః భావః సాహిత్యం, లేక సహితం రససంయుక్తం తస్య భావః సాహిత్యం) రసము వసు హితమైనది లేక రససంయుక్తమైనది సాహిత్యము లేదా (హితేన సహితం శ్రేయస్కరం రచితం సహితం తస్య భావః సాహిత్యం) అంటూ నిర్వచించు శ్రేయస్కరమైన రసముతో కూడినది సాహిత్యం అని అభిప్రాయ మనుచున్నది. ఈ సాహిత్యజగత్తుకు ఆధార భూతమైన రసము నే బ్రహ్మ ఆకృతిగా దర్శించినట్లు 'రసోవైసః' అను ఋషుల్లు చాటుచున్నారు. రసమే పరబ్రహ్మ. "మహాత్మా సర్వభూతాత్మా", కొంత సర్వభూతాత్మకమే పరబ్రహ్మ స్వరూపము. యీ ప్రపంచము సర్వభూతమయమైనది. కావున రసమయమైన లేక బ్రహ్మమయమైన ప్రపంచ హితమూ ప్రపంచ సహితమూ అయినదే సాహిత్యం. బ్రహ్మ సృష్టిలోని మొకుదుకులు సమకించుతూ సరితపథగాములూ, బ్రహ్మానందబుల్లుగా ప్రాణికోటిని నడిపించునది సాహిత్యజగత్తు. దానికి స్రష్ట కవి. అందువలన కావ్యసృష్టియొక్క ముఖ్యోద్దేశ్యము విశ్వశ్రేయము.

కాలమును అనుసరించగా, సంఘమునకు హితంగా వుంటూ సంకుచితార్థమూ, సంస్కారాత్మకమూ అయిన రచనలను కవి సృష్టిస్తాడు. కొంటే కవి సృష్టిలో భాషాభేదమ్మయులకు తావులేదు. సమకాలీకములూ, ప్రాచీనములూ అయిన సోదర భాషల లోని పైపేరిక రాముడేయకవినులను కవి ఆహ్వానంగా స్వీకరిస్తాడేకాని త్యజించనప్పడు.

ఏ ఖండమున వున్నా, ఏ దేశమున వున్నా, ఏ భాషారాష్ట్రమున వసించినా, కళావేత్త లందరిదీ ఒకే శాఖ. కవులు ఏలోకమున వున్నా వారి ఆలోకనము దివ్యాలోకనమే! వారు ఏభాష మాట్లాడినా యే

